## విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 12.01.2017.**

## <u>పోలీస్ తరహా సైరన్ వాడుతున్న ప్రైవేట్ కారు సీజ్ మరియు దానిని ఉపయోగించిన వారిపై చట్టపరమైన చర్యలు.</u>

ది.10.04.2017వ తేది నాల్గవ సింహం యాప్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు, కృష్ణలంక కరకట్ట నుండి వెటర్నరీ హస్పటల్ వైపు ఎ.పి 16 ఎ.వై 7979 నెంబరుగల ప్రైవేట్ కారు పోలీస్ సైరన్ వేస్తూ చుట్టుప్రక్కల వారిని ఇబ్బంది కలిగిస్తూ వస్తుందని ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే 2 ట్రాఫిక్ సెక్టర్-2, ఇనెస్పెక్టర్ గారు సదరు కారు ఆచూకీని తెలుసుకుని కారును సీజ్ చేయడం జరిగింది.

ఎ.పి 16 ఎ.వై 7979 అను నెంబరు గల కారు అవనిగడ్డకు చెందిన గుడివాడ శ్రీమన్నారాయణ తన కారుకు యమ్.వి.యాక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా నిషేధిత పోలీస్ సైరనను బిగించాడు. ది.10.04.2017న, ఆ కారును కృష్ణలంక కరకట్ట నుండి పశువుల హస్పిటల్ జంక్షన్ వైపు పోలీస్ సైరన్ వేస్తూ ప్రయాణం చేశాడు. ఈ సైరన్ వల్ల అసౌకర్యానికి లోనైన వారిలో ఒకరు నాల్గవ సింహం యాప్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పంధించిన కంట్రోల్ రూమ్ సిబ్బంది ట్రాఫిక్-2 ఇన్స్‌పెక్టర్‌కు సమాచారం తెలియజేయడం జరగింది. ఈ వాహనం గురించి ఆరా తీసిన ట్రాఫిక్-2 ఇన్స్‌పెక్టర్‌కు, ఈ రోజు, నగరంలోని తిరుగుతున్న ఆ వాహనాన్ని నడుపుతున్నా హర్ష అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, ఆ కారుని సీజ్ చేశారు యమ్.వి.యాక్ట్ రూల్స్‌ను అతిక్రమించిన అతనిపై చర్యలు తీసుకొవడమైనది. ఇతనితోపాటు ఆ కారును యమ్.వి.యాక్ట్ రూల్స్‌కు వ్యతిరేకంగా కారుకు పోలీసు తరహా సైరన్ బిగించిన ఒనర్ పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

చట్టప్రకారం కొన్ని తరహా సైరన్లను కొన్ని కొన్ని ప్రత్యేక సర్వీసులకోసం నిర్దేశించడమేనది. దీనిని అతిక్రమించి కొందరు, తమ వాహనాలకు, యమ్.వి.యాక్ట్ రూల్స్‌ను ఉల్లంగింస్తు అటువంటి సైరన్లను వాడుతు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారు.

ఇటువంటి సైరన్లను అనుమతి లేని వాహనములను ఎవ్వరైనా వాడినట్లైతే వెంటనే అట్టి వాహన్నాన్ని సీజ్ చేయడమే కాకుండా, వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలను తీసుకోంటామని తెలియజేస్తున్నాము. ఈ విషయమై ప్రజలు కూడా సమాచారం ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

-- xx --